


# శ్రీధర్ కార్టూన్లు

- నవ్వులు
- చురుక్కులు
- చమక్కులు

# BVS CARTOONLU

రాసినవి: ఓ వంద కథలు
వేసినవి: ఓ వెయ్యి కార్టూన్లు
ముద్రించినది: మరో మలుపు కథల పుస్తకం.
బీవీఎస్ కార్టూన్లు

**Designing by:**
KM Digital
BVL Navakhanth - 9381316456
Chikkadpalli, Hyd

**Author:**
**BVS PRASAD**
**+91 8309229265**
**bvcartoons@gmail.com**

BLUEROSE PUBLISHERS
India | U.K.

Copyright © BVS PRASAD 2025

All rights reserved by author. No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means, electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior permission of the author. Although every precaution has been taken to verify the accuracy of the information contained herein, the publisher assumes no responsibility for any errors or omissions. No liability is assumed for damages that may result from the use of information contained within.
BlueRose Publishers takes no responsibility for any damages, losses, or liabilities that may arise from the use or misuse of the information, products, or services provided in this publication.This publication includes images sourced from publicly available material.Author claims no rights on the images used in this publication.

For permissions requests or inquiries regarding this publication, Pplease contact:

BLUEROSE PUBLISHERS
www.BlueRoseONE.com
info@bluerosepublishers.com
+91 8882 898 898
+4407342408967

ISBN: 978-93-7139-391-1

First Edition: July 2025



# బి వెరి సింపుల్

ఈ కార్టూనిస్టు నాకు బాగా పరిచయస్తుడు. మంచి మిత్రుడు. పెద్ద చదువుతో, LIC లో ఉన్నత ఉద్యోగం చేసి, ఒక మంచి కుటుంబంలో ఎదిగిన బిడ్డ గా తండ్రి మెచ్చిన కొడుకుగా, స్నేహితులతో చక్కటి అనుబంధం కలిగి, నలుగురితో నవ్వుతూ, నొప్పింపక, తానొవ్వక హాయిగా జీవితం గడుపుతూ, కార్టూన్లు గీసి నవ్వులు పంచుతూ సాగే ఈ సామ్యుడి పేరు BVS. ఈ పేరుతోనే కార్టూన్ లోకం ప్రముఖుల్లో ఒక్కడు.

ఈ మధ్య తనకొక కార్టూన్ పుస్తకం అచ్చు వేయించుకోవాలన్న కోరికతో, తన లేప్ టాప్ లో పదిలమైన కార్టూన్లన్నీ ఒకసారి తిరగేసి, కొన్ని దశాబ్దాలుగా తాను గీసిన నవ్వుబొమ్మల్ని కొల్లాజ్ లో పెట్టి చూసి మురిసి పోయి వాటెని పేపర్ మీద అచ్చు వేయించే కన్నా, ట్రెండీ గా మరో మార్గం అన్వేషించాడు.

ఈ రోజుల్లో ప్రజానీకానికి పుస్తకాలు చదివే ఓపికెక్కడిది పైగా పుస్తక ప్రచురణ వ్యయ ప్రయాసలతో కూడుకొన్న పని. అందుచేత ఫోన్ లో కార్టూన్ల FLIP BOOK పెట్టేస్తే పోలా... అనే అద్భుతమైన సింపుల్ ఇడియా తట్టింది, BVS కి. దాని ఫలితమే ఈ అందమైన నేటి ఫోన్ కల్చర్ కి సరిపడే ప్రయోగాత్మక మైన ఈ 'కార్టూన్ పొరలే పుస్తకం ! ( ఫ్లిప్ బుక్ కి BVS, తెలుగు అనువాదం! ) చెప్పొద్దూ, ఈ LIC వాళ్ళు సూపర్ ఇడియాల దిట్టలు.

BVS అక్షరాలు, గుండ్రం గా వుంటాయి. కార్టూన్ వ్యాఖ్యలు క్లుప్తమైన వాక్యాలు. వాటికి తగ్గ బొమ్మలు చూడ ముచ్చటగా వుంటాయి. అనవసర బాక్ గ్రవుండు గీతలుండవు. ఈ కార్టూన్ సంకలనం, మూడు వాల్యూంస్ గా వీక్షకుల ఫోన్ లో క్లిక్ చేయగానే దర్శన మిస్తుంది. జనల్ కార్టున్లు, డాక్టర్ కార్టూన్లు, మొగుడ్స్ పెళ్ళాంస్ కార్టూన్లు, అన్నీ నవ్వుల గుళికలే. నాకు బాగా నచ్చినవి డాక్టర్ కార్టూన్లు. ఇవి బీ వీ ఎస్ ప్రత్యేక శైలి. వూహాలనండీ, వ్యాఖ్యలనండీ, బొమ్మలనండీ, టాప్ టక్కర్ కార్టూన్లు. ఒకటికి మించినది మరొకటి. యమకింకర్లనడుగుతాడు, చివరిక్షణాల పేషంటు. డాక్టర్ బిల్లు కట్టి తీసుకెళ్ళమని. కింకరులు బిత్తర పోతారు. అమ్మాయిలకి పైటలమ్మే కార్టూన్ ఎక్స్ట్రార్డినరీ. మంచి తిండి, మంచి ఆలోచన, మంచి సెల్లూ ( ఎక్కువ సేపు చూడనిది ) బెస్ట్ ఆరోగ్య లక్షణాలంటాడు BVS.

ఈ BVS పొరలే కార్టూన్ పుస్తక మాడల్ ను ప్రతీకార్టూనిస్టూ అనుకరించి, భవిష్యత్తులో, సెల్లులో కార్టూన్లు చూపించి, తెలుగు పాఠక లోకాన్ని రీలూ, వాట్సాప్ల బారినుంచి తప్పించి హాయిగా, ఆనందంగా నవ్వుల జడివాన లో తడుపుతారని ఆశిస్తాను.

చివరిగా, కార్టూన్ ఫ్లిప్ బుక్ కి కొన్ని నియమాలున్నాయండి. బొమ్మ, వ్యాఖ్య, రెండూ క్లుప్తంగా వుండాలి. వీక్షకుడి కంటికి సున్నితంగా ఇంపుగా కనిపించాలి. A cartoon has to BE VERY SIMPLE. ఇదే BVS ఫార్ములా.

-జయదేవ్, చెన్నై- 51, April 20, 2025.



# BVS & TVS

నేను గూడూరులో పనిచేసేటప్పటి నుంచి బివిఎస్ పరిచయం, అంటే ఇంచుమించు 35 ఏళ్ళ పరిచయం మాది. వారు ప్రస్తుతం హైద్రాబాద్ లో వున్నా మా స్నేహం కొనసాగుతున్నది.


ఆయన కార్టూన్ పుస్తకం తేవడం మంచి విషయం. లోగడ కూడా ఒక కథల పుస్తకంతెచ్చారు. ఆ విధంగా ఆయన రచయిత, కార్టూనిస్ట్ . నెల్లూరులో బీవీఎస్ ఉన్నపుడు కార్టూనిస్టుల మీటింగులు జరిగేవి. అందరితో చాలా కలుపుగోలుగా ఉండే వారు.


కార్టూన్ పుస్తకం చాలా బాగుంది. మొదటి నుంచి చివరిదాకా నవ్వులే నవ్వులు. చివరిదాకా ' కార్టూన్లు చదవాలి అనిపిస్తుంది. మొగుడు పెళ్ళాలు మీద గీసిన కార్టూన్లు చాలా బాగున్నాయి. డాక్టర్ కార్టూన్లు అన్నీ బాగున్నాయి. సర్వేంద్రియాణాం నయనం ప్రధానం కార్టూన్, వైట్ రైస్ లో తవుడు కలుపుకొని తినడం, ఫేస్బుక్ లో లైక్ కొట్టడం, ఉగాది రోజు తగులాడు కోవడం, నానా చెత్త కడుపులో వేయడానికి అదేమీ డస్టుబిన్ కాదు, హాస్పిటల్ బిల్ కట్టేసి రా, సీరియల్ ముందొక మాత్ర - తరువాత ఒక మాత్ర, జీర్ణం జీర్ణం వాతాపి జీర్ణం కార్టూన్లు ఈ పుస్తకంలో ప్రత్యేకత సంతరించుకున్నాయి. మొత్తంగా చెప్పాలంటే అందరి లైబ్రరీలలో వుండదగినదీ పుస్తకం.


Ramprasad TVS


వస్తున్నా! వస్తున్నా!!
అట్లాగే! అట్లాగే!!

2




మా వారే!
కూరలకి!!


అబ్బాయి కాస్త అమాయకుడైతే
అయ్యాడులేవే అమ్మా!
నా మాట విని పడుంటాడు!



ఈసారి మాత్రం ఒకే ఒక్క
ఓటు తేడాతో నువ్ వోడిపోడం
ఖాయం దొర!
బీవీఎస్


సరస్వతి టీచర్
పెద్దయ్యాక ఏం చదువుతావ్ ?!
వాట్సాప్


నీవు వ్రాసిన 'ఏప్రిల్ ఫూల్' కవితకు
ప్రథమ బహుమతి వచ్చిందోయ్!
1
ఏప్రిల్




తొలి
తెలుగు
అక్షరం!
బీవీఎస్


చెయ్యి చూడ్డం దేనికమ్మా.. మొగుడూ పెళ్ళాల మధ్య తగవులు ఎప్పటికీ సమసిపోవు గానీ.. వెళ్ళిరా!




ప్రస్తుత తెలుగు దుస్థితి

ప్రసాద్ జెబీయస్



నువ్ పెళ్ళి ఇలా డీలే చేస్తూ పోతే నీకు చివరకు మిగిలేది ముదిరి పోయిన బెండకాయలే! ఈ సంవత్సరమన్నా నోనో - ఎస్సో తేల్చు!!



అర్జెంట్ అవసరం బ్రో!
ఓ లక్ష సర్దుదూ! రేపిచ్చేస్తా!!
ఎనీ టైం మనీ
ఏటీఎమ్



కాస్త దగ్గరగా వచ్చి కొట్టు బాబూ!!
అవసరం లేదు తాతా! డబ్బులు కదా.. ఎంత దూరాన ఉన్నా లాగేస్తోంది!!
టీ స్టాల్




ఫీలింగ్



సీనియర్ సిటిజన్లకు కన్సెషన్ లేదా సార్!
ఆఫీసు


మనం పోతున్నది మీరు చెప్పిన
ఫ్లై-ఓవర్ మీద నుంచే సార్!!



ఇన్నేసి ఆప్‌ల ద్వారా డబ్బు ఖర్చుపెట్టుకోడం
బాగా ఈజీ అయిపోయిందే!!
ఖర్చుపెట్టేకొద్దీ బ్యాంకు ఎకౌంట్‌లో డబ్బు పెరుగుతుంటే
ఎంత బావుణ్ణు!!
Pay



'ఉప్పు'డు
ఓ ఫైవంటే
ఇప్పుడే
ఓ ఫైవ్ లాక్స్



నాడు
నేడు



మీ నాన్నకి బోలెడంత పలుకుబడి ఉందంటున్నావ్‌గా. మరి నువ్వా బడిలోనే చదువుకోవచ్చుగా!
E.M.



డబ్బు తీసుకొంటారు!
ఓటెయ్యరు!!
ప్రజాస్వామ్యంలో
ఎక్కడో
నీతికి - నిజాయితీకి
లంకె తెగిపోయింది
సెక్రట్రీ!!


సెల్ ఫోన్‌లో
మాట్లాడుతూ
డ్రైవింగ్ చేస్తే
స్వీయ నియంత్రణాలేక
మీరు నిండు నూరేళ్ళూ
ఆయుష్షు ఇచ్చినా
గేట్లు బద్దలు కొట్టుకొని
వచ్చేస్తున్నారు మహాప్రభో!


లే బావా సుబ్బావ్! నిన్నో వెయ్యిమందికి
హ్యాపీ న్యూ ఇయర్ అని చెప్పినట్టున్నావ్!
ఇంతకీ నీకు నువ్వు చెప్పుకొన్నావట్రా!!
2 JAN


కాస్త ఎక్కువ
తాగిట్టొన్నాడు!


నేనూ సేమ్ స్కూల్. హైయ్యర్ తెలుగు టీచ్ చేస్తుంటాను!
టాలెంట్
ఇంగ్లీష్ మాధ్యమం హై స్కూల్



ఒకే ఒక ప్రశ్న! సమాధానం కరెక్ట్‌గా చెబితే నెలకు లక్ష రూపాయల ఉద్యోగం నీదే!
నీ ఆధార్ నంబర్ చెప్పవోయ్!
ఇంటర్వ్యూ



గూగుల్ ఫే, ఫోన్ పే, పేటీయం .. ..
అన్ని డిజిటల్ పేమెంట్ ఆప్‌లున్నాయిరా!
ఎటొచ్చీ బ్యాంక్ ఎకౌంట్‌లోనే బాలెన్సు లేదురా!


గాజులా!
ఎవరూ వేసుకోవడం లేదు -
అడగటం లేదమ్మా!!



ఏడుస్తూ ఏడు రూపాయలు కవరు కోసం
పడేస్తారు గానీ- మీలా సంచీ తెచ్చుకోరు మేడమ్!
సూపర్ మార్కెట్


అడ్వొకేట్
ఏమండీ !
ఏ పని చెప్పినా వాడు
చేయకుండా మీకు
అప్పీలు చేసుకోమని
తప్పించుకొంటున్నాడు!!


మీరు కూడా సెల్ఫీ
చూసుకొంటూ లేటుగా
వెళ్తున్నార్ట! ఆయుఁ!


అత్యంత రమణీయముగా సాగుతున్నది
తిక్కనగారి రచన. శాంతి పర్వము ప్రతులు
కావలెనని తెలుగు ప్రజల నివేదన!
సిద్ధం కండని మనుమసిద్ధుల రాజాజ్ఞ!
తాళపత్రములు త్వరగా తయారు
చేసి యుంచుడు!!
బీయస్ ప్రసాద్


అమ్మా! ప్రామిస్, నేనూ ఒక రోజూ
పెద్ద ఎర్ర బొట్టు పెట్టుకొంటానే !!
OPERATION
SINDOOR
SUCCESS



సెల్లీ...
వాడి ఏడుపు చెల్లీ అని కాదే!


NO
లైటుగుల్ చెప్పరా!!



23 ఏప్రిల్. ప్రపంచ పుస్తక దినోత్సవం!
ఒకప్పుడు..
బుక్‌వర్మ్స్
అనబడేవారు!
నేడు..
ఫేస్ బుక్..
వాట్సాప్, ఇన్‌స్టా వర్మ్‌లు!
బీవీయస్


వేటు
ఓటు
కంటి ఆస్పత్రి


తెలుగు భాష పరిరక్షణ గురించి చర్చ
ఈజ్ ఇట్ నాట్!!
చర్చ మొదలు పెట్టకముందు వరకూ ఇంగ్లీష్ అంటూంటాం. చర్చ మొదలవగానే బిగుసుకుపోయి ఆంగ్లము - ఆంగ్లము అంటాం! తెలుగోళ్లం!!
చర్చ
ప్రసాద్ బీవీయస్


యంగర్ జెనరేషన్
వాళ్ళు పొట్టల్లో పాలు
పోయడానికి రావటం లేదేం
మమ్మీ!.. ''





మిమ్మల్ని వృద్ధాశ్రమానికి పంపను అత్తయ్యా!
అక్కడ మా అమ్మ పడుతున్న కష్టాల్ని చూస్తున్నా కదా!



గత నెల నేను పంపిన నాలుగు కథలు -
రెండు నవలలు నిమజ్జనం చేసేసారా సార్!
ఎడి'టర్'



ఊ అంటావా! ఊహూ అంటావా?
ఢాం అంటావా! తుస్సుమంటావా?


ఎలా కాల్చాలో
డాడీ గూగుల్
సర్చ్ చేస్తున్నారు
ఆగండి!!



రచయిత్రిగా
నువ్
నిలబడ్డాలని
మా వారు
చెప్పారండీ!!


మమ్మీ నిమజ్జనం స్పెల్లింగ్ చెప్పు!
ఎన్నైఎమ్మై..— ఏమోరా.. డాడీ నవ్వుతారు!!



అమ్మగా ఓమాట!- మీ నాన్నలా కాకుండా పిల్లల భవిష్యత్తు కోసం, మీ రిటైర్మెంట్ కోసం - జీవిత బీమా చేసి ఉంచు నాయనా!..


బయటు ఫుడ్డా!!
అదే బెడ్డు ఎక్కించింది!!
సీజనల్ వ్యాధులనుండి జర భద్రం!!


లాయర్
విడాకుల
స్పెషలిస్ట్
అర్జంటుగా ఈ సెల్‌ఫోన్‌తో విడాకులు కావాల్సార్!



నువ్వేం బెంగపడకు కోడలా!
FDA అప్రూవ్డ్ పసుపేలే!!


తర్వాత తర్వాత అనకండి. నా మాటవిని త్వరలో వీలునామా వ్రాసేయండి!
బీవీఎస్


52






L అవతారం
రిటైర్డు
ఇంకొంచెం కూర వడ్డించు..


మీరంతా రాంగ్ నెంబర్లు పట్టుకెళ్తున్నారనే మీ ఎమ్.డీ పంపాడు!
8..3..3..8..
3883


1000/- రూ.
ఇచట మీ చేతులు చూడబడును
ఫీజు: 1000/రూ.



నా సంతకం యిట్టే దింపేస్తావటకదా!
దా.._యిది నీ పోస్టింగ్ ఆర్డర్!
చెయ్యవోయ్..
మేనేజర్


గత ప్రభుత్వ అక్రమాల త్రవ్వకం శాఖ


పెళ్ళాం - బిడ్డల్నీ, ఆస్తీ పాస్తులు వదిలిపెట్టి
వెళ్ళి పోతున్నాననే దిగులు కూడా లేదు గానీ
వాట్సాప్ మిస్సయిపోతాననే గుబులుగా వుంది
డాక్టర్!
బీవీయస్



నాకు జీతంగా మీరేమీ ఇంతని ఇవ్వక్కర్లేదు!
నేనెంతెంత ఖర్చు పెట్టుకొంటూంటే -
అంతంత ఇస్తూంటానే చాలంటున్నాడు సార్!
యజమాని
గోవిందాకం.


నేను మా కోడల్ని ఫాలో అయిపోతా!
అందుకే హాయిగా ఉన్నా వదినా!



STAR
వాళ్ళు 5 మంది. మనం వచ్చింది స్టార్ హోటల్‌కి.
బిల్లు నేను కడతా.. నేను కడతా అని ఎగేసుకొని పర్సు
మొదట్లు బైటకు తీయకండి! అదిరిపోయే బిల్లుకి
మీ నెల జీతం చాలదు!!



నాడు
నేడు


దేవుడా! దేవుడా!
రోజులో
ఒక్కగంటైనా
సెల్ కి దూరంగా
వుండేలా
వరం ఇవ్వు
దేవుడా!!



ఏ మాటకామాటే
చెప్పుకోవాలి..
ట్రీట్మెంటు సంగతి
నాకు తెలదు గానీ,
ఇక్కడ
సాంబారు
చాలా బావుంది!
స్పెషల్ వార్డు
ICU



డెంటిస్ట్
మీ యింట్లో
చేమదుంప సాంబారటోయ్!
నోరు ఘుమఘుమ లాడిపోతోంది!


బాగా రుచిగా వచ్చింది ములక్కాడ సాంబారు.. పప్పేసి.. తీస్కో!
పొడి కూర గుత్తొంకాయ్..తీస్కో సుబ్రావ్! రోజూ ఇలా X-ఛేంజ్ చేస్తుంటే వంట శ్రమే వుండదు. కదూ!




అప్పుడు
జీర్ణం జీర్ణం వాతాపి జీర్ణం!!
ఇప్పుడు
జీర్ణం జీర్ణం వాట్సప్ జీర్ణం!!


నువ్ తప్పు వ్రాసావ్ అనడానికి లేదోయ్!
నీతి కొరత ఉన్నది! జాగ్రత్త!



మీ మనవరాలు రాత్రంతా మేలుకొనే ఉంటోందంటే - ఏం లేదమ్మా - పాప మమ్మీడాడీలు ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లే కదమ్మా!
చైల్డ్ స్పెషలిస్ట్






త్వరగా లెక్కెట్టి తెమల్చవోయ్..
కింద ACB వాళ్ళు కారు పార్క్
చేస్తున్నారని
ఫోనొచ్చింది!!
ఆఫీస్
బీవీయస్.



ఈమె మా చెల్లెల్లే! పక్క వీధిలో పాల పాకెట్లు ఎక్కడ దొరుకుతుందో దీనికి తెలీదు గానీ, ఫ్లోరిడాలో నిన్నటి నైట్ టెంపరేచర్ ఎంతో అడుగు! ఠక్కున చెప్పేస్తుంది!!


ఇంకాస్త టైం పట్టేట్టుంది సార్!
గ్లాసులు ఖాళీ అయ్యేదాకా
ఆగమంటున్నారు!!
బీవీయస్


నా గుండెల మీద రెండు కుంపట్లున్నాయిరా!
ఎన్ని సంబంధాలు చూసినా కుదరట్లేదు!!



బ్యాంక్
అబ్బే.. నాకు ATM కార్డెందుకు సార్! ఏకంగా ఒక ATM ఇప్పించేయాలి!


నాన్నేం చేస్తారో చెప్పగానే -
నా లవర్ బ్రేకప్ చెప్పేసిందమ్మా..
లాయర్
విడాకుల
కోర్టు
బీవీఎస్



బీవీఎస్


వాయిదా పద్ధతి లేదా సారూ!
బీవీయస్


బస్ స్టాండ్
పైటలమ్మో పైటలూ..
బీవీయస్


అబ్బే! ఆ సెల్ నాది కాదురా..
నా వైఫ్‌నైనా మరచిపోతానేమో గానీ.. ..
నా సెల్‌ని మాత్రం అస్సలు మర్చిపోనురా!!


రెండే ప్రశ్నలడిగిందిరా..
ప్యాకేజీ ఎంత? బ్యాగేజీ వుందా?



RAM..
RAM..
RAM..
బిజీ బిజీ కంపెనీ
రామ్..
రామ్..
రామ్..
బీవీయస్


చేతకాదు..
పనికి రాదు..
ఛట్!
చెప్తేనా?


నిన్నే ఊర్నించి వచ్చింది!
అరియర్సు క్లియరెన్సు లేరా!!
ఇంకేంలే...!



ఈ జన్మలో మీ అవసరం రాకూడదని
దీవించండి మావయ్యా!
బీవీఎస్



ఉండుండు!
భక్తి శ్రద్ధలు గల దానివి. –
ఆశీర్వచనం కోసం వచ్చావ్!
చీర మార్చుకొని వస్తాను!


ఆన్‌లైన్ మోసాలతో జాగ్రత్త!
మీ బ్యాంక్
ఈ ముసలాయన రోజుకి రెండు సార్లొస్తాడు! బ్యాలెన్స్ ఎంతని చెక్ చేసుకొని పోతుంటాడు!



కళాకారులకి సన్మానం
నేను మీకు చేస్తాము గానీ, ముందు మీరు నాకు సన్మానం చేయండి! ఓకే!
టీవీఎస్


అమెరికా నుంచి విమానాల్లో
దిగేవాళ్ళకి మనం షోకేస్ పీసులా.
ఈ కోడ్‌బా వాడ్డం చూసి
మతిపోతూంటదట. తెలుసా!!



'శుద్ధోదక స్నానం సమర్పయామీ..'
అంటే మినరల్ వాటర్ బాత్ కదా మమ్మీ!!


ఆ అమ్మాయిని మన ఇంటికి పిలవరా ...
చీరా జాకెట్ పెట్టి పంపుతాను ..
నేడే చూడండి!
బీవీఎస్




మాట్రిమొనీ
కుదర్లేం లేదంటే-
మోటార్ మనీయే!


మీ అబ్బాయే..
సాఫ్ట్‌వేర్.. మంచి పాకేజీనే.
కాదన్నా!!
మా అబ్బాయికి. ఆ
అమ్మాయికి గొడవలు
వచ్చేవి కాదుకదా!!


పెళ్లిచూపులు
జాతకాలు బాగా కుదిరాయిరా నాయనా!
జీతం పేకేజీలు కుదర్లేదట్రా నాయనా!!
బాబు


మొగుడ్స్
బోనస్ కార్టూన్లు
పెళ్లామ్స్

# 'భవిష్య' ప్రసాదు




ఆకలేసినవాడు డైరెక్టుగా వంటింట్లోకి వెళ్లిపోయినట్టు, ప్రసాద్ కార్టూన్ల రుచి తెలిసిన వాళ్లు సరాసరి లోపలి పేజీల్లోకి దూకేస్తారనీ, ముందుగా నాముందు మాట చదవరనీ నాకు ముందే తెలుసు. అన్ని కార్టూన్లూ చూసేక చివర్లో నా ముందు మాటని చదువుతారు. ఇది తెలిసికూడా నేను ముందు మాట రాయడానికి ముందుకొచ్చానంటే దానికారణం ప్రసాదు మీద నాకున్న అభిమానం.

'ప్రసాదు కార్టూన్లు బావుంటాయి' అని నేను రాస్తే మీ ఫ్రెండే కదా.. అలా రాయక ఇంకెలా రాస్తారు" అని అంటారేమో ఇది చదివిన వాళ్లు. అందుకే తేడా లేవన్నా వున్నాయేమో ఏకి పారేద్దామని అతని కార్టూన్ల ని నిశితంగా పరిశీలించా. కథ అడ్డం తిరిగింది!!

వంకలు కాదు కదా- నేను చూసి నేర్చుకునేవి, ఆశ్చర్యం కలిగించేవి చాలా కనిపించాయి! క్లుప్తమైన వ్యాఖ్య, పాత్రల చుట్టూ రిలీఫ్, అనవసరమైన గీతలు లేకపోవడం. ఔరా! అనుకున్నా!

ఇక ఎవరేమనుకున్నా వాస్తవం చెప్పాల్సిందే తప్పదు. ప్రసాద్ కార్టూన్లన్నీ ఆణిముత్యాలు, చెప్పదలచుకున్నది శషభిషలు లేకుండా డైరెక్టుగా క్లుప్తంగా చెప్పడం అతని ప్రత్యేకత. లబ్ధ ప్రతిష్ఠులైన ఇతర కార్టూనిస్టుల ప్రభావం మీద పడకుండా మొదటినించీ తనకంటూ ఒకశైలిని ఏర్పరచుకుని ముందుకు సాగుతున్నాడు ప్రసాద్.

అందరికీ ఇతగాడు BVS ప్రసాదేమో గానీ, నాకు మాత్రం 'భవిష్య' ప్రసాద్ !' అనగా వచ్చే తరానికి కూడా ఇతని కార్టూన్లు వసి వాడనివి! ఎప్పటికీ అలరించే 'ఎవర్ గ్రీన్' నవ్వులవి!! అందువల్ల ప్రసాద్ ఇంకా విజృంభించాలనీ, మరిన్ని మంచి కార్టూన్లు ప్రతిరోజూ వెయ్యాలనీ మనసారా కోరుకుంటున్నాను.




సరసి (కార్టూనిస్టు, రచయిత)

BVS ప్రసాద్ !! పేరులో మత్తుందో లేదో తెలియటం లేదు కానీ.. ఆయన వేసే కార్టూన్లలో ఓ చమక్కు, చురక, నవ్వు మళ్ళీ విరుపు (సద్విమర్శ) అన్నీ ఉంటాయి. ప్రపంచ ప్రఖ్యాత కార్టూనిస్టు సల్జ్ (SCULTZ) గారి కేరికేచర్ ఛార్లీ బ్రౌన్ (తుంటరి మేధావి) చేష్టలవలే BVS ప్రసాద్ గారి కార్టూన్లు - ఎవర్ ఫ్రెష్ గా ఉంటాయి. స్పాంటేనియస్ గా .. అనేక సంధర్భాలలో చకచకా కార్టూన్లు రాసులుగా వేసేయగల సమర్థులు. మంచి బాష, వెకిలితనం లేని హుందాతనం నిండిన కార్టూన్లు వేయడం లో మేటి. డెబ్బయ్ వయస్సుల్లో.. 18 ఏళ్ళ పడుచు ఆలోచన్ల చిలిపి కార్టూన్లూ వేసి.. వయస్సు మనస్సుకు అడ్డం కాదని ఢంఖా భజాయించగల సమర్థుడు. ఆయన సహచర్యం మాబోటి వారికి జ్ఞానం నేర్పింది. వారు సదా కార్టూనోద్భవంతులుగా ఉండాలని కోరుకుంటూ..



సాయికృష్ణ పొన్నగంటి - కార్టూనిస్ట్




రామశేషు - కార్టూనిస్ట్


శ్రీ బీవీ గారు మంచి కార్టూనిస్ట్. వీరి కార్టూన్స్ వ్యంగ్యంతో పాటు ఆలోచనలని రేకెత్తిస్తాయి. ముఖ్యం గా హెల్త్ టూన్స్ కార్టూన్స్ ని మనం అనుసరిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు. మొగుడ్స్ పెళ్లామ్స్ కార్టూన్స్ పరిశీలిస్తే దంపతుల మధ్య జరిగే చిన్న, చిన్న గొడవలకి కౌన్సిలింగ్ లాగా ఉపయోగ పడుతుందని చెప్పొచ్చు. బీవీ గారు వేసిన చాలా కార్టూన్స్ గురించి ఎంతో మాట్లాడొచ్చు కానీ - ఒక కార్టూన్ గురించి చెపుతాను. "మా ఇంట్లో ఇంటర్ నెట్ కనెక్షన్ వుంది, మనుష్యుల మధ్య కనెక్షన్ లేదు" అంటుంటాడు ఇంటి పెద్ద, ఇలాంటి విలువైన కార్టూన్లు ఎన్నో ఈ e flip పుస్తకంలో వున్నాయి. బీవీ గారు ఎప్పటికి మా లాంటి వారికి ప్రేరణే..!



బీపీ తెప్పించే ఆవిడకి
బీపీ రాదు డాక్టర్!
డాక్టర



పెళ్ళైందా? అని కాదు.. బాగా బుద్ధొచ్చిందా! అని అడగండి!


ఎవరి పాటికి వాళ్ళం
రీల్సూ వీడియోలూ
చూసుకొంటున్నప్పటినుంచీ
మా మధ్య గొడవలు బాగా
తగ్గిపోయాయనుకో పిన్నీ!



ఏవండీ మీకుర్చీ దగ్గరగా వేస్కోండి! మీతో తగులాడ్తాను!
ఈ రోజు తగులాడితే - ఏడాది పొడుగునా ఎంచక్కా
బాగా టైం పాసవుతుంది!!
ఉగాది!


ఇదుగో.. మిమ్మల్నే! నేను చెట్టు పైకొచ్చేదాకా
మీరు మరే ఆడదెయ్యి వెంటపడకండి!



ఛీ అని న్యూస్ చూస్తానంటావు! ఏముంటుందక్కడ?
రేపులు, రైడ్లు, నేరాలు, ప్రమాదాలు, కేసులు, కోర్టులు తప్ప!
ఆపేస్తున్నా!!
న్యూస్



అలసిపోవడానికి మీరు పడ్డ కష్టమేంటండీ!
A టు Z, వన్ టు నైన్. మహా ఐతే జీరో! ఇవేగా
మీరు ఎంతసేపైనా టైప్ చేసేది!!


## అప్పుడు : ఇప్పుడు





మీ అమ్మ చేస్తే కాకర కాయ కూర
కరకర భలే వుందని తిన్నారుగా..
ఈ రోజు నేను చేసాను.. తినండి!



ప్రీ వెడ్డింగ్ షూట్ గట్రా అయ్యిందా నాయనా!
ఇక మాంగల్యం తంతునానేనా ...



అనారోగ్యం, నొప్పులూ, కష్టాలూ ఇప్పటికి
ఎలాగూ ఉన్నాయి. మనం అలాంటివే
పాతవి తలచుకొని బాధను మళ్ళీ
అనుభవించడం దేనికి ?!



జీవితం లో మీరు ఇప్పుడిప్పుడే
సుఖపడుతున్నారు
కదత్తయ్యా !!


నెల్రోజులు సెల్ ముట్టుకోనని
మా ఆయన్తో పందెంకాచానే!


మీరు రిటైరైపోయారు. ఇహనైనా
ఆ మొహాం ప్రశాంతంగా పెట్టుకోడం
అలవర్చుకోండి!!



మన సంఘంలో చేరాలనుకొంటేనే
నువ్వూ ఇటూ వచ్చి నుంచోవోయ్!
భార్యాబాధితుల సంఘం



షడ్రుచులకీ - అరిషడ్వర్గాలకీ
తేడా తెలీదా మీకు..! హన్నా!
C++
JA
బాలీమ్స్




చెప్పాను కదోయ్..
మాయావిడ మాటల వాడకంలో
మహా పొదుపు
రా!


రిటైరయిన నాటివరకే నమ్మా
నేను ఈమెకు మొగుడు.. —..



UCI
ఏమండీ! ఈ సారి ఇంటి నుండి
వచ్చేటుప్పుడు మర్చిపోకుండా
ఎర్రరంగు చీర తెండి!
మ్యాచింగ్ బాగుంటుంది!!


ఇంతగా పొగిడేస్తోందంటే..–
ఏ కోరికల
చిట్టా విప్పుతుందో..


భూకంపం వస్తోంది దిగవే!
చీర మార్చుకొని వస్తా ఆగండీ!..



50% డిస్కౌంట్ సేల్! సేల్!
అబ్బే! చీరలకీ, బంగారానికీ కళ్ళద్దాలు పన్లేదండీ.. పదండీ..
నువ్ కళ్ళద్దాలు మరిపోయి వచ్చేనట్లున్నావే..


పక్కింటావిడ వేసిన ముగ్గులు
బాగున్నాయని ఫేస్‌బుక్‌లో
లైకులు కొట్టారట!?



మీ ఆయన చేసిందే అయితేనేం..
నువ్వు చేసావని చెబితే మా ఆయన
లొట్టలేసుకొని లాగిస్తాడు!


ముగ్గో..
ముగ్గు..


పెళ్ళైన కొత్తల్లోనే మేలు! ఆ న్యూస్ పేపరు అరగంట చూసి పక్కన పడేసేవారు!!


మా ఇంట్లో ఇంటర్నెట్ కనెక్షన్ వుంది..
కానీ మనుష్యుల
మధ్యే కనెక్షన్ లేదు!



కోర్టు.
ఏ నాడూ వాయిదాలకు
హాజరు కాలేదు. ఈ రోజు
విడాకులిస్తారంటే టైముకు వచ్చి చచ్చారు!



నిన్నంటే..మహిళా దినోత్సవం సుబ్బారావ్!
రోజూ కాళ్ళకు దణ్ణం పెట్టాలని
ఎక్స్‌పెక్ట్ చేసి ఉహాయింటే కాకు!
నా మాట విను!!



బావా అంటే రా! రా!! అని !! తెలుసా!
గోవా అంటే పోరా!! అని తెల్సా!


పప్పు రుబ్బివ్వడం కూడా రాదనే
మిమ్మల్ని పప్పుసుద్ద అనేది!!


బాగా లేటుగా వచ్చావ్ ప్రసాద్!
LIC


సేల్!
ఎలాగైనా మా ఆయన చేత ఈ రోజు ఓ చీర కొనిపిస్తానని నా ఫ్రెండ్ ముందు ప్రతిజ్ఞ చేసానండీ! ప్లీజ్!
సేల్. ఇయర్ ఎండ్
వెల్‌కం



పాపమయ్యా! పెళ్ళాన్ని చూసి జడుసుకోవడం
జబ్బేం కాదు..
మెడకాయ మీద తలకాయున్న ఏ మగాడినైనా
అడుగు చెబుతాడు!!
డా. ప్రశాంత్
మానసిక వైద్యుడు


భార్యను
లొంగదీసుకో
ఎలా?
భర్తను
దీసుకోవడం
ఎలా?



టీ ఇస్తే కాఫీ అంటారు.. కాఫీ తెస్తే టీ
కావాలంటారు.. మీతో వేగలేక పోతున్నానండీ!



రోజూ- మీరు 'షాకౌతారు' అనే
వీడియోలు చూసి చూసి.. ..
డాక్టర్



మాకో క్విజ్!
వడల్లోకి మినప్పప్పు వేస్తారు!
పెసరపప్పుతో వడపప్పు ఎందుకు
తయారు చేస్తారు?!
చెప్పండి చూద్దాం!
శ్రీరామ నవమి


ఆ టీవీ కూడా పట్టుకు పోరా నాయనా!
సీరియల్స్ చూస్తూ - వండదు, పెట్టదు!
సీరియల్
ఆయన సెల్ కూడా పట్టుకు పోరా బాబూ!
దాన్లో తల దూరిస్తే - ఉలకరు.. పలకరు!



ఫస్ట్‌డే ఫష్షోకి
టిక్కెట్లు తెచ్చినా
లేటటే !!



మా ఆయనా!
వాట్సాప్‌తో లేచి ఇన్‌స్టాతో నిద్రపోతారు!


అప్పులోళ్ళు వస్తే
అటక మీద లేరని చెబుతాను
గానీ.. అప్పు ఎట్లా
తీరుస్తారో నాకు చెప్పండి!!



ఇంకేమైనా ప్రశ్నలు వేయండి!
ఈ ఇంటికి దగ్గర్లో కర్రీపాయింట్ వుందా?


ఫేస్బుక్‌లో రోజుకి 256 మంది స్నేహితులతో మాట్లాడుతుంటారు..
ఇంట్లో ఎవ్వరితో ఒక్క నిముషం
మాట్లాడడు మావారు !!



పోట్లాడే పెళ్ళాంతో గెలవడానికి మందులుంటూ ఉండవు సుబ్బారావ్! ఔనౌనే.. అట్టాగే.. అంటూ సర్దుకుపోవడమే సరైన మందు!!
డా. సమయస్ఫూర్తి
బీవీఎస్


పేకాడ్డం మర్చిపోయారా!
ఈ మధ్య మీ పర్సు పల్చగా కనబడుతోంది!
బీవీఎస్


ఏమండీ! మీరు రవ్వల నెక్లెస్ కొంటున్నట్లు ఒకటే ఫీలింగ్స్ వస్తున్నాయండీ!!


నైటీ వేస్కొని దేవుడి దీపం పెట్టొచ్చులే అని..
'స్నానం చేశావా' అని అడిగానే..


మీరు చెప్పినట్లు ఇంటికి దూరంగా గంటు సేపు నడుస్తూంటే మనసుకు ప్రశాంతంగా వుంది డాక్టర్!!


అప్రియం ప్రియం భూయాత్..
పెళ్ళాం అప్పుడప్పుడూ కంచులాగా
కనపడొచ్చు.. కానీ "కనకం! బంగారం"
అంటూనే ఉండాల్రా!!


మీ మొహం మండా!
కనపడి చావండి!
అబ్రకదబ్ర
మెజీషియన్



నవ్వుల డాక్టర్ కార్టూన్లు
బై

# నా అభిమాన కార్టూనిస్టు 'మా 'బీవీఎస్'.....





నాకున్న అతి కొద్ది మంది అభిమాన కార్టూనిస్టులతో మా బీవీఎస్ ఒకరు. తక్కువ గీతలతో కార్టూన్ గీసి తక్కువ బ్యాక్ గ్రౌండుతో కార్టూన్ ముగించి కొద్ది రాతతో నవ్వించే కార్టున్లంటే నాకెంతో యిష్టం. అవన్నీ మా బీవీఎస్ గారి కార్టూన్లలలో కొట్టొచ్చినట్టు కనబడి పాఠ కులను యిట్టే నవ్వించేస్తాయి, మరి యింత కంటే ఓ కార్టూనిస్టు నుండి పాఠకుడు ఏమి కోరుకుంటాడు. అందునా బీవిఎస్ తన కార్టూన్ లలో నీట్ నెస్ కి పెద్ద పీట వేస్తాడు. బొమ్మలు కూడా అందంగా పొందికగా వుంటాయి. అందుకే ఆయన కార్టూనంటే నాకెంతో యిష్టం.


అంతేకాకుండా జీవియస్ ఆయన కార్టూన్లకు పదార్ధంగా వివిధ అంశాలను ఎంచుకోవడం కూడా ఆయన కార్టూన్లు చాలా తొందరగా పాఠకుల హృదయాలను చేరుకోవడం ఒక కారణం. బీ వీయస్ కార్టూన్లు ' సింప్లీ సూపర్' అని చెప్పొచ్చు.. అందం గా, సింపుల్ గా ఎక్కువ కార్టూన్లు అలవోకగా అందించడం ఆయన హాబీ. అందుకే ఆయన కార్టూన్లంటే నాకు ఇష్టం కాబట్టి ఆయన అభిమానినయ్యా... ఏది ఏమైనా, కొంచెం ఆలస్యమైనా అంటే జీవితకాల ఆలస్యమైనా చాలా చాలా ఆలస్యమైనా గానీ మనందరినీ నవ్వించడానికి ఆయన కార్టూన్ల సంకలనం తీసుకు వస్తు న్నారంటే అంత కంటే ఆనందం ఏముంటుంది చెప్పండి ఒక కార్టూనిస్టుగా నాకు.ఈ సందర్భం గా బీవీఎస్ గారికి హృదయ పూర్వక అభినందనతో


బాచి, కార్టూనిస్టు
విజయవాడ



ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే జబ్బుతప్ప
నీకు ఎలాంటి రోగమూ లేదోయ్!!
డా. గీత


ప్లాస్టిక్ సంచుల
వాడకం
క్యాన్సర్ కారకం



నిన్ను పట్టి పీడిస్తున్నవి
మూడే మూడు నాయనా!
ఉబ్బు జబ్బు వెబ్బు!!



ఆరోగ మస్తు!
సరిగా చదువ్ సుబ్రావ్
య వత్తు నీ చేతిలోనే! జీవన శైలి మార్చుకో!
డా. బీవీఎస్
బీవీఎస్



నానా చెత్తా పడేయడానికి ఇదేవన్నా డస్ట్‌బిన్ అటయ్యా ప్రసాదూ!!
డాక్టర్ ఆరోగ్యస్వామి



బాసూ! నిజ్జం చెప్పు.. మీరూ
చిరుధాన్యాలు తిన్లేకే కదూ!


అనారోగ్యం
ఆరోగ్యం


వార్ రూమ్
డాక్టర్స్ కాన్ఫరెన్స్
ఏ రోగానికి ఏ మందు వాడాలి అనే చర్చ బదులు - మన ఖర్మ కాకపోతే మనిషి రోజుకు ఎన్ని నీళ్ళు తాగాలి, ఎంత సేపు నడవాలి, అసలు నడవొచ్చా లేదా, కుక్కర్ వాడొచ్చా కూడదా.. ఈ బేసిక్స్ చెప్పాల్సిన దుస్థితి దాపురించింది!!


హోటల్
ఇడ్లీ
వడ, పూరీ
ఉప్మా, దోసె
బర్గర్
పిజ్జా
అన్ని రకముల
మా ప్రత్యేకత
హాస్పిటల్
X రే
ECG ఎకో
ట్రెడ్ మిల్
ఎండోస్కోపీ
యాంజియోగ్రామ్
అవర్ కన్సల్టెంట్స్
అన్ని సదుపాయములు
మా ప్రత్యేకత



బ్రౌన్ రైస్ వండుకొని తిన్లేకున్నాం అన్నయ్యగారూ..
అందుకని వైట్ రైస్‌లా తవుడు కలుపుకొని తింటున్నాం!!


మొబైలూ - ల్యాప్‌టాప్‌ల్లో మొహాలు దూర్చేసి
కంటికి నిద్ర లేకుండా - వంటికి శ్రమ లేకుండా -
తిన్నామా పడుకొన్నామా అన్నట్లు జీవన విధానం
సాగిస్తే వంట్లోంచి పుట్టుకొచ్చే సునామియే బాబూ
ఈ డయాబెటిస్!
బీవీఎస్



కాల్చేటప్పుడు 'మెసేజ్' వచ్చే కొత్తరకం
సిగరెట్లు.. మీ కోసం గిఫ్ట్ ప్యాక్ చేయించా..
బీవీఎస్


కంటి ఆసుపత్రి
సర్వేంద్రియాణాం నయనం ప్రధానం
ట్రిం గ్..
ట్రిం గ్..
బీపీయస్


రాత్రిళ్ళు యూట్యూబ్ చూస్తాం మానండి చాలు!
సంతానం సాఫల్యం IVF సెంటర్


రోజూ యోగా చేస్తాను. ఆరోగ్యంగా వున్నాను -
నువ్వేదో రాంగ్ నెంబర్ కొచ్చావు.. పోవోయ్!
అని మహా ధీమాగా నవ్వుతూ చెబుతున్నాడు సార్!!


సార్! మా హోటల్ లో టిఫిన్స్
బాగా రుచిగా వుంటాయి..
ఆ ఫోన్ పక్కన పెట్టండి సార్!!
హోటల్ రుచి!


నీ గుండె లబ్ డబ్ బదులు
లబోదిబో అంటోదయ్యా!
అవున్సార్..
మీరు బిల్లెంత
వేస్తారోనని!
డాక్టర్



ఈ మనుషులు ఎరువుల మందుల
తెగ కొట్టేస్తున్నారు..
బాగా కడిగాకే
తినాలి సుమీ!!


ఏమ్మా.. నేను చెప్పినట్లు మాత్రలు సరిగా వేస్కుంటున్నావా!
సీరియల్‌కి ముందొకటి తర్వాత ఒకటి రెగ్యులర్‌గా వేస్కుంటున్నానండీ.
డా. ట్యాబ్


వారం రోజులు వాట్సాప్ ఉపవాసం
చేయించమ్మా! అన్నిరోగాలూ వదుల్తాయి!
డాక్టర్



హాస్పిటల్ బిల్ కట్టేసి రావోయ్..
అభ్యంతరం లేకుండా
నీతో వచ్చేస్తా!
UCI
బీవీఎస్



నా ఫ్రెండు.., ప్రసాద్!
'నవ్వితే ఆరోగ్యం' అని
యూట్యూబుల్లో చూసినప్పట్నుంచీ
అవసరం లేకున్నా అలా
నవ్వుతూవుంటాడులే!


అధిక బరువు, బానపొట్టు, తగ్గని ఒత్తిడి - మూడూ వున్నాయ్! ... జాగ్రత్త పడకపోతే త్వరలో "తీపి కబురు" వింటావోయ్!!
డా. మధు
చక్కెర వ్యాధి నిపుణుడు
బీవీఎస్


డా. మాన్‌సిక్
నీ కెందుకమ్మా..ఆయన సెలగ్గాయనికి ఖర్చేయకు..లేకుంటే మానసిక్ అయ్యేలాగున్నాడు!!


ఈ ప్లాస్టిక్ భూతాన్ని తొక్కేయి వామనా!!


మీకెందుకు?
పిజ్జా, బర్గర్, డోనట్, ఫ్రెంచ్ ఫ్రైస్, పానీ పూరీ —
నాకేవి నచ్చితే అవే తింటాను డాక్టర్! మీరు
కావాలంటే రెండు మాత్రలు పెంచండి..
డా. సంజీవ్
బీవీఎస్


ప్లేటు దగ్గరకు తెచ్చినప్పటినుంచీ - ఇంట్లో
చేసినవి 'ఇదొద్దు - అదొద్దు' అనడమేనా నీ పని?
బైట బండి దగ్గర నానా చెత్తా తినడం వల్లే నీకు
ఆకలి లేకపోవడం - అనారోగ్యం!!


బిల్డింగులు కట్టాలంటే
..మనమూ బిల్లింగులు చేయాల్రా!
డాక్టర్
HOSPITALS


డాక్టర్
బోడి మందు చీటీ కాదు -
నాక్కావల్సింది మందుముక్క
అని విసురుగా
వెళ్ళిపోయాడు
సార్!

# అంజలి

**అమ్మ నాన్న గురువులు దైవం అందరికీ నమస్సులు. ఎందరో మహానుభావులు! అందరికీ వందనం.**

కార్టూన్ కళ పరిచయం చేసింది నాన్న - సండే యిండియన్ ఎక్స్ ప్రెస్  స్ట్రిప్ కార్టూన్స్ చూపేవారు. దస్తూరీ బాగుంది. కార్టూన్లు వేయగలవని వెన్ను తట్టింది జయదేవ్ గారు. బొమ్మలు దగ్గర నుంచీ తెలుసుకొన్నది రామ్ ప్రసాద్ గారి నుండి. తమ్ముడు రవి i బాల్ టాబ్లెట్ కొని నా ముందు పడేసి యింప్రూవ్ చేస్కోమని సవాల్ విసిరాడు. ఎలా వాడాలో- సాఫ్ట్ వేర్ల నుంచీ సహాయం చేసినది రామ్ శేషుగారు, మా సాయికృష్ణ వెయ్యండి సార్ అనే ప్రోత్సాహం తోడు. ఐ పాడ్ ప్రోకియేట్ వాడమని సూచించి ముందడుగు వేయించినది లేపాక్షి గారు.


అడిగినదే తడవుగా  నా తొలి కార్టూన్ పుస్తకానికి ముందు మాట వ్రాసి ఇచ్చి, సదా వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న గురుదేవులు శ్రీ జయదేవ్ గారు, శ్రీ సరసి గారు, శ్రీ బాచి గార్లకు నమస్సులు, ధన్యవాదాలు! మరియు మా నెల్లూరు మిత్రులకు  స్నేహపూర్వక కృతజ్ఞతలు!!

-సదా నన్ను ప్రోత్సహించే హాస్యానందం ఎడిటర్ శ్రీ రాముగారికీ, నా కార్టూన్లు ప్రింట్ చేసి ప్రోత్సహించిన పత్రికలకూ ముఖ్యం నా తోటి కార్టూనిస్ట్ మిత్రులకూ మరీ ముఖ్యంగా నవ్వులు చిమ్మే చదువరులకూ


నమస్సులు. ధన్యవాదాలు!!

నవ్వులు పారలే ఈ ఫ్లిప్ బుక్ లోగో రూపకల్పన, తయారు చేసి యిచ్చిన మిత్రుడు శ్రీ కళ్యాణక్రిష్ణన్ గారికి కృతజ్ఞతలు.

# BVS CARTOONLU



బీవీఎస్



బీవీఎస్‌ది పత్యేక శైలి
వూహలనందీ, వ్యాఖ్యలనందీ,
బొమ్మలనందీ! టాప్ టక్కర్ కార్టూన్లు
- జయదేవ్



బీవీఎస్ ప్రసాద్ కార్టూన్లు ఆణిముత్యాలు
వసి వాడని ఎవర్ గ్రీన్ నవ్వులవి!
- సరసి

